# కండ్లముందు కనిపిస్తున్న అభివృద్ధి

- ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి
- పేట పట్టణంలో పార్టీ జెండాలావిష్కరణ, కొల్లంపల్లిలో సబ్ స్టేషన్ ప్రారంభం

నారాయణపేట, అక్టోబర్ 3: తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక అభివృద్ధి కండ్ల ముందు కనిపిస్తున్నదని ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని 1 నుంచి 10 వార్డుల్లో ఎమ్మెల్యే బీఆర్ఎస్ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా 10వ వార్డులో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందన్నారు. తనకు మళ్లీ అవకాశం కల్పిస్తే పేట నియోజకవర్గ రూపు రేఖలు మారుస్తానన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని విద్యా సంస్థలు ఏర్పాటు చేసి విద్యా హబ్‌గా మారుస్తానన్నారు. అనంతరం క్యాంప్ కార్యాలయంలో క్రీడా పరికరాల పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ అనసూయ, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ జ్యోతి, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు విజయ్‌సాగర్, ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి, మున్సిపల్ కమిషనర్ సునీత, బీఆర్ఎస్ నాయకులు చంద్రకాంత్, ప్రతాప్‌రెడ్డి, శివరాంరెడ్డి, జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.



సబ్ స్టేషన్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యేఎస్.రాజేందర్‌రెడ్డి

### 24 గంటల విద్యుత్ అందిస్తున్న ఏకైక రాష్ట్రం

నారాయణపేట రూరల్, అక్టోబర్ 3: దేశంలో 24 గంటలు విద్యుత్ అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి అన్నారు. పేట మండలం కొల్లంపల్లిలో రూ.2 కోట్లతో నిర్మించిన 33/11 విద్యుత్ సబ్‌స్టేషన్‌ను మంగళవారం ఆయన ప్రారంభించి మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడితే రాష్ట్రంలో విద్యుత్ తీగలు బట్టలారేసేందుకు పనికి వస్తాయని గత పాలకులు, నాయకులు మాటలను పటాపంచలు చేస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో అన్ని రంగాలకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందిస్తున్నారన్నారు. ప్రధానమంత్రి స్వరాష్ట్రం గుజరాత్‌తోపాటు పలు రాష్ట్రాలు నిరంతర విద్యుత్ సరఫరా కోసం ప్రయత్నించి విఫలమయ్యాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ ఉద్యోగులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. కొల్లంపల్లి సబ్‌స్టేషన్ పరిధిలో 2,230 గృహాలు, 935 వ్యవసాయ బోర్లు, 23 ఇండస్ట్రీలు, 258 ట్రాన్స్‌ఫార్మర్లకు విద్యుత్ సరఫరా కానుందన్నారు.

### స్పోర్ట్స్ కిట్ పంపిణీ

పేట మండలంలోని వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాలకు ప్రభుత్వం మంజూరు చేసిన స్పోర్ట్స్ కిట్‌ను కిట్లను మంగళవారం క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి ఆయా గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడా సామగ్రి ఆయా గ్రామాల్లోని క్రీడకారుల మెరుగైన సాధనకు దోహదపడతాయన్నారు. ఆయా కార్యక్రమాల్లో కార్యక్రమంలో ఎంపీపీ అమ్మకోళ్ల శ్రీనివాస్‌రెడ్డి, జెడ్పీటీసీ అంజలి, సర్పంచ్ సాయిరెడ్డి, జెడ్పీకో ఆప్షన్ సభ్యుడు తాజుద్దీన్, ఎంపీటీసీలు దామోదర్‌రెడ్డి, లాలు నాయక్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ జ్యోతి, వైస్ చైర్మన్ లక్ష్మీకాంత్, ఉపసర్పంచ్ వడెప్ప, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వేపూరి రాములు, విద్యుత్ శాఖ ఎస్ఈ ప్రభాకర్, డీఈ సంజీవరెడ్డి, డీఈ ఎంఎన్‌పీ నందకిశోర్, ఏఈ సాయినాథ్‌రెడ్డి, కన్‌స్ట్రక్షన్ ఏడీ, ఏఈలు, సివిల్ ఏడీ, ఏఈలు, వివిధ గ్రామాల సర్పంచులు రాములు, రాంమోహన్,కృష్ణనాయక్, ఎంపీడీవో వెంకటయ్య, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు,పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



సర్పంచులకు స్పోర్ట్స్ కిట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి

## ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలి

- అధికారులకు సూచించిన కలెక్టర్ శ్రీహర్ష



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీహర్ష

నారాయణపేట టౌన్, అక్టోబర్ 3: అధికారులు సరైన శిక్షణ పొంది ఎన్నికలను స్వేచ్ఛా వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించేందుకు కృషి చేయాలని కలెక్టర్ శ్రీహర్ష అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో ఎన్నికల నిర్వహణపై సిబ్బందితో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతూ అధికారులు ఎన్నికల ప్రవర్తన నియమావళిపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఎన్నికల నిబంధనలు ఎవరూ అతిక్రమించకుండా చూడాలన్నారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన క్షణం నుంచే ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వస్తుందన్నారు. నియోజకవర్గం, మండల స్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎలక్షన్ కోడ్ అమలులోకి వచ్చిన మొదటి రోజు నుంచే వందశాతం పనులు మొదలు పెట్టేలా సిద్ధం కావాలన్నారు. ఎన్నికల నివేదికలు సకాలంలో అందజేసేలా పనితీరు పెంపొందించుకోవాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు మయాంక్ మిట్టల్, అశోక్‌కుమార్, ఆర్డీవో రాంచందర్, సెక్టోరియల్ అధికారులు, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

## వైద్య శిబిరం విజయవంతం

నర్వ, అక్టోబర్ 3: మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్య కేంద్రంలో మంగళవారం వైద్యాధికారి కేశవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ కార్యక్రమానికి డీఎంహెచ్‌వో డాక్టర్ శైలజ , వైస్ ఎంపీపీ వీణావతి ముఖ్య అతిథులుగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో మాట్లాడుతూ నీతి ఆయోగ్ కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరం నిర్వహించారన్నారు. వైద్య శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 9 వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. ఇందుకు ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు సహకారం అందించాలన్నారు. వైద్య శిబిరంలో దాదాపు 385 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం 5 మంది టీబీ రోగులకు వైస్ ఎంపీపీ వీణావతి నిత్యావసర సరుకులు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహేశ్వర్‌రెడ్డి, నాయకులు కిరణ్ ప్రకాశ్‌రెడ్డి, దండు అయ్యన్న, శంకర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.


## విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ

దామరగిద్ద, అక్టోబర్ 3: మండలంలోని ఉడ్మల్‌గిద్ద పాఠశాల విద్యార్థులకు మంగళవారం రఘుపాల్ క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీ జయంతిని పురస్కరించుకొని 102 మంది విద్యా ర్థులకు రెండు జతల స్పోర్ట్స్ దుస్తులు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు అంబరీష్ దాత రఘుపాల్‌కు అభినందనలు తెలిపి సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ విశాలాక్షి, విద్యాకమిటీ చైర్మన్ విజయలక్ష్మి, వీవోఏ వీరప్ప, ఉపాధ్యాయులు వెంకటయ్య, నరేశ్, సంజీవ్, రాజు, బస్వరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారిణికి సన్మానం

మక్తల్‌టౌన్, అక్టోబర్ 3: జాతీయ స్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైన కర్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని శివానిని మంగళవారం ఉపాధ్యాయులు సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు రఘువీర్ నామాజీ, పీఈటీ బి.రూప మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి ఖేలో ఇండియా సౌత్‌జోన్ ఖోఖో సబ్ జూనియర్స్ పోటీల్లో విద్యార్థిని శివాని ప్రతిభ కనబర్చి. ఈనెల 6 నుంచి 8 వరకు తమిళనాడు రాష్ట్రంలో జరిగే జాతీయ స్థాయి ఖోఖో పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎల్లప్ప, నరేశ్, శిరీషా, ప్రియాంక, పొన్నమ్మ, జంగయ్య, నర్సప్ప తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న అధికారికి సన్మానం



జిల్లా పౌరసరఫరాల శాఖ మేనేజర్‌ను సన్మానిస్తున్న అధికారులు

నారాయణపేట టౌన్, అక్టోబర్ 3: బదిలీపై వెళ్తున్న జిల్లా పౌరసరఫరాల శాఖ మేనేజర్ హతీరాంను మంగళవారం జిల్లా అధికారుల సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో డీడబ్ల్యూవో వేణుగోపాల్, బీసీ సంక్షేమశాఖ అధికారి కృష్ణమాచారి, ఏడీఏ జాన్‌సుధాకర్, డీపీఆర్‌వో రషీద్ తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు

- జెడ్పీటీసీ వెంకటయ్య



మత్స్యకారులకు చేపపిల్లలను పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు

మాగనూర్, అక్టోబర్ 3: బీఆర్ఎస్ ప్రభుత్వం మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపుతున్నదని జెడ్పీటీసీ వెంకటయ్య అన్నారు. మంగళవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మాగనూర్, కృష్ణ మండలాల మత్స్యకారులకు ప్రభుత్వం సబ్సిడీపై అందజేసిన చేప పిల్లలను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత పాలకులు మత్స్యకారులను విస్మరించాయన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కులవృత్తులకు ప్రాధాన్యత నిస్తున్నారన్నారు. అందులో భాగంగా మత్స్యకారులకు వంద శాతం సబ్సిడీతో చేపపిల్లలను పంపిణీ చేస్తూ వారి అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నారన్నారు. ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేయడమే కాకుండా పట్టిన చేపలను ఊరూరా తిరిగి అమ్ముకునేందుకు వాహనలను అందజేస్తుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ రాజు ఎంపీపీ శ్యామలమ్మ, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్ రెడ్డి మత్స్యకార సంఘం నాయకులు నాగరాజ్ ఫీల్డ్ అసిస్టెంట్ అన్నిల్ ఉమ్మడి మండలంలోని అన్ని గ్రామాల మత్స్యకార సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే అన్నివర్గాల అభివృద్ధి



సమావేశంలో మాట్లాడుతున్న రైతుబంధు జిల్లా కన్వీనర్ భీమయ్య గౌడ్

దామరగిద్ద, అక్టోబర్ 3: బీఆర్ఎస్ ప్రభ్యుతంతోనే అన్నివర్గాల అభివృద్ధి సాధ్యమని రైతుబంధు సమితి జిల్లా కన్వీనర్ భీమయ్యగౌడ్ అన్నారు. మంగళవారం మండలంలోని గడిమున్‌కన్‌పల్లి, విఠలాపూర్, సజనాపూర్ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటు అనంతరం బీఆర్ఎస్ ప్రభుత్వం కుల, మతాలకతీతంగా అన్నివర్గాలకు సంక్షేమ పథకాలు అందించిందన్నారు. మరిన్ని సంక్షేమ పథకాలు అమలు కావాలంటే ప్రతి ఒక్కరూ బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని కోరారు. కానుకుర్తి గ్రామంలోన రైతుబంధు సమితి జిల్లా నాయకుడు వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారం నిర్వహించారు. విఠలాపూర్‌లో వైస్ ఎంపీపీ దామోదర్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ బక్క నర్సప్ప, శెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఉపాధ్యాయులకు శిక్షణ

నారాయణపేటరూరల్,అక్టోబర్ 3: జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ నిర్వహణపై బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు ఆదర్శ బీఈడీ కళాశాలలో ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డీఈవో అబ్దుల్‌ఘని మంగళవారం ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అన్ని యాజమాన్యాల ప్రభుత్వ, ప్రైవేటు ఉన్నత,ప్రాథమికోన్నత పాఠశాలల్లోని హెచ్ఎంలు ,ప్రిన్సిపాల్స్, ఎస్‌వోలు తమ పాఠశాలలోని సైన్స్ ఉపాధ్యాయులను శిక్షణకు పంపాలన్నారు. సైన్స్ ఉపాధ్యాయుడు లేని చోట ఎవరైన ఇతర ఉపాధ్యాయుడిని పంపాలన్నారు. ఏమైనా సందేహాలుంటే డీసీ భానుప్రకాశ్ 9440167947, మహేశ్‌కుమార్ 9032544877 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని పేర్కొన్నారు.

## పాఠశాలలకు చెత్త డబ్బాల వితరణ

మరికల్, అక్టోబర్3: మండల కేంద్రంలోని బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలకు మరికల్ యువక మండలి సభ్యులు చెత్త డబ్బాలను సర్పంచ్ కస్పె గోవర్ధన్ చేతుల మీదగా మంగళవారం పాఠశాల హెచ్ఎం దత్తాత్రేయకు అందజేశారు. ఈ సందర్భంగా యువక మండలి అధ్యక్షుడు రవికిరణ్ మాట్లాడుతూ పాఠశాల ఆవరణలో మధ్యాహ్నం భోజనం చేసే విద్యార్థులు చెత్త ఎక్కడ పడితే అక్కడ వేయడంతో పాఠశాల ఆవరణ అపరిశుభ్రంగా మారిందని అందువల్ల చెత్త వేయడానికి పాఠశాలకు డబ్బాలు అందజేసినట్లు తెలిపారు. విద్యార్థులు చెత్తను డ్రమ్ములో వేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో యువక మండలి అధ్యక్షుడు రవికిరణ్, సభ్యులు శేఖర్, చింటు, చెన్నయ్య,అనీఫ్, ఉమేశ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 'మేరామిట్టి మేరా దేశ్'

మరికల్, అక్టోబర్ 3: మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం మేరా మిట్టి మేరా దేశ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. భారత్ అమృత్ మహోత్సవ ముగింపు కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు మట్టిని సేకరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కస్పే గోవర్ధన్ మాట్లాడుతూ సేకరించిన మట్టిని జిల్లా విద్యాధికారికి అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఎం దత్తాత్రేయ, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.